


# నవభూమి

## పాలమూరు

అనుబంధం

14 మార్చి ,2025 శుక్రవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


### హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన

# రంగులతో జరుపుకోవాలి

- ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు, మహిళల పట్ల మర్యాదగా ఉండాలి
- ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరడం కఠినంగా నిషేధం
- ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక  బందోబస్తు ఏర్పాట్లు
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి మార్చి13( నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా ప్రజలు హెూలీ పండగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతిలో లభించే, చర్మానికి, పర్యావరణానికి హాని కలిగించని న్యాచురల్ కలర్స్ ను వినియోగించి, ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వనపర్తి  జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరడం కఠినంగా నిషేధించబడింది. జిల్లా ప్రజలు,యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడం వంటివి చేయకూడదు అన్నారు. బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను తరుచూ గమనిస్తూ వారికి సరైన మార్గాలను నిర్దేశించాలన్నారు. యువత వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. హెూలీ పండగ సందర్భంగా శుక్రవారం 6 గంటల నుండి 12 గంటల వరకు హెూలీ పండుగ జరుపుకోవాలని, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక  బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని సూచించారు. ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ వనపర్తి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి  జిల్లా ఎస్పీ హెూలీ పండగ శుభాకాంశాలు తెలియజేశారు.

### గణితపై 3,4,5 తరగతుల విద్యార్థులు,వాటిపై

# పట్టు సాధించేలా...

- ఏఐ టూల్స్ ద్వారా బోధన చేసేందుకు ఏర్పాట్లు చేయాలి
- విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి మార్చి13(నవభూమి ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో  భాష, గణిత విషయాలలో వెనుకబడిన 3, 4, 5 తరగతుల విద్యార్థులు, వాటిపై పట్టు సాధించేలా ఏఐ టూల్స్ ద్వారా బోధన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ భాష, గణిత విషయాలలో వెనుకబడిన 3, 4, 5 తరగతుల విద్యార్థులు వాటిపై పట్టు సాధించేలా ఏఐ టూల్స్ ద్వారా బోధన చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో  ఎంపిక చేయబడిన 11 పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ ఆధా రిత బోధన ప్రారంభం కావాలన్నారు. ఆయా మండలాల ఎంఈవోలు చొరవ తీసుకొని సకాలం లో ప్రారంభించే విధంగా చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. ఈ విధానం ద్వారా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెరిగి భాషలు, గణిత శాస్త్రం పై కొంతమేర పట్టు సాధించే అవకాశం ఉంటుందని చెప్పారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, మహానంది, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

# సంక్షేమం సాధ్యం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాలకు మహర్దశ
- 5లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో తలకొండపల్లిలో
- సిసిరోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కల్వకుర్తి,తలకొండపల్లి,మార్చి 13,నవభూమి:**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములోని 2వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 5లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసి ప్రారంబించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుగంటి గణేష్ మాట్లాడుతూ,కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వారు పేర్కొన్నారు.తలకొండపల్లి మండల కేంద్రములోని 2వ వార్డులో 5లక్షల ఎస్సి సబ్ ప్లాన్ నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి పోతుగంటి గణేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మాజీ ఎంపీటీసీ పెంటయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి నరసింహారెడ్డి,రాజు రెడ్డి,పుట్ట పాండు,పోతుగంటి గణేష్, మీసేవ మల్లేష్,తుమ్మ నరసింహ గోపాల రమేష్  జూలపల్లి శ్రీనివాస్ నూకం శేఖర్ పురుషోత్తం సురేష్ కృష్ణ జంగయ్య యాదయ్య భాస్కర్ రామస్వామి నరసింహ యాదగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి,మార్చి13,నవభూమి:**తెలంగాణజాగృతివ్యవస్థాపక అధ్యక్షులు, నిజామాబాద్ ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత ని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.వారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ,తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,పూరీ రమేష్,వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వనపర్తి మార్చి 13(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మండల పరిధిలో బున్యాదిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగశేషులు మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణతో మెలుగుతే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని, అదేవిధంగా పాఠశాలలో ఒక ఉపాధ్యాయునిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నప్పుడు కలిగే అనుభూతి చూసిన విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని భావిభారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రదానోపాధ్యాయులు గా భాను ప్రకాష్ ,ఉపాధ్యాయులుగా సింధు శ్రీ ,ప్రణీత,సిద్దు, అభిరామ్, అభిలాష్, ఆకాష్, ఋషి కుమార్, చరణ్ ,తరుణ్, కీర్తి , గౌతమి, హర్షవర్ధన్ అయ్యారు.ఈ కార్యక్రమంలో ఈ పాఠశాలలో గతంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయులు మైనద్దీన్, ఉపాధ్యాయులు దామోదర్, పాఠశాల ఉపాధ్యాయులు దొడ్ల దయానంద్, దుర్గాప్రసాద్, నవాజ్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

**కృష్ణ, నవభూమి :** ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్, రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీ ర్ణతకు కృషి చేయాలని జిల్లా వి ద్యా శాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. మండల పరిధిలోని కేజీబీవీ ఇంగ్లిష్ మీడియం బాలికల పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వి ద్యార్థినులతో ఆయన మాట్లాడారు. పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యా లను చేరుకోవడానికి పట్టుదలతో శ్రమించాలని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి, ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంఈవో నిజాముద్దీన్, ఎండీఎం ఇన్‌చార్జి యాదయ్యశెట్టి, జీసీడీవో నర్మద, సీఆర్పీ అమీన్‌రెడ్డి ఉన్నారు.



### జిల్లాలో సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నిర్మూలించేందుకు

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి మార్చి13( నవభూమి ప్రతినిధి):** జిల్లాలో సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి, మధుమేహం, వేసవి కాలంలో వచ్చే వడదెబ్బలను అరికట్టేందుకు వైద్య శాఖ ద్వారా చేపడుతున్న చర్యల పై గురువారం కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. మిషన్ మధుమేహ ద్వారా జిల్లాలోని 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి నివారణకు అవగాహన, మందులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ఇప్పటి వరకు దాదాపు 70 శాతం పూర్తి అయ్యిందని మిగిలినవి మార్చి 25 లోపు పూర్తి చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. జిల్లాలో మధుమేహం బారిన పడకుండా ఉండటానికి, వచ్చినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లలో మార్పులు, వ్యాయామం పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా గోడపత్రికలు చేయించి ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అనుమానిత లక్షణాలు ఉన్న క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని ఏ ఒక్క అనుమానితున్ని వదిలిపెట్టవద్దని కలక్టర్ ఆదేశించారు. దాదాపు 99 శాతం ప్రక్రియ పూర్తి అయ్యిందని మిగిలిన ఒక్క శాతం సైతం త్వరలో పూర్తి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి తెలిపారు. క్షయవ్యాధి నిర్ధారణకు గల్లా పరీక్షతో పాటు ఎక్సరే తీసి క్షయవ్యాధి నిర్ధారణ పకడ్బందీగా చేయాలని సూచించారు. వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా అవగాహనతో పాటు అవసరమైన మందులు అన్ని ప్రాథమిక కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని కలక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధిహామీ లో పనిచేసే వారికి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎవరైనా వడదెబ్బకు గురి అయితే సెలైన్, అవసరమైన మందులు ఇచ్చి పూర్తిస్థాయి వైద్యం అందించే విధంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన సలహాలు సూచనలు ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్ర రావు. డాక్టర్ పరిమళ, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి రైతు రైతు చట్టాలపై

# అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి.రజని
- రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన
- నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేస్తే కఠిన శిక్షలు

**వనపర్తి మార్చి 13(నవభూమి ప్రతినిధి):** నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు.గురువారం పెబ్బేరు మండల పరిధిలోని గురువారం జనుంపల్లి గ్రామంలో ఉన్న రైతు వేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రతి ఒక్క రైతు కూడ రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు.అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు.అదేవిధంగా కార్యక్రమంలో ఉద్దేశించి





అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల సదుపాయాలను అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. పెబ్బేరు మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు పొందడానికి అవసరమైన అర్హతలు పత్రాల గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య,అగ్రికల్చర్ డైరెక్టర్ శివ నాగిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న, టిజిబి బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్,ఏ.ఈ.ఓ లు జయశ్రీ, ఆంజనేయులు, ప్రశాంత్ పాల్గొన్నారు



# రోడ్డు బాధితులకు స్థలాలను త్వరగా మంజూరు చేయాలి

### పెబ్బేరు పట్టణంలో సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలి

### కమిషనర్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేత



**వనపర్తి మార్చి 13(నవభూమి ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ, పట్టణంలో గల సమస్యలపై కమిషనర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయంలో వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అందరికీ సమన్యాయంగా విస్తరణ చేపట్టాలని, బాధితులకు స్థలాలను త్వరగా మంజూరు చేయాలని విన్నవిస్తూ రాబోయే వేసవి కాలాన్ని గుర్తుంచుకొని పట్టణంలో ఎక్కడ మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని, చెత్త బండ్లు సరిగా రావటంలేదని, అన్ని వార్డులకు సరిగా రావడం లేనందున సకాలంలో చెత్తను తీసుకుపోయే విధంగా సహకరించగలరని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమా రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు రామకృష్ణ, పట్టణ మాజీ అధ్యక్షులు కంచి ఆంజనేయులు, బలరాం, మోతే రఘు, కార్తీక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

### హర్షం వ్యక్తం చేసిన పెబ్బేరు ప్రెస్ క్లబ్






**వనపర్తి మార్చి 13(నవభూమి ప్రతినిధి):** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న పెబ్బేరు ప్రెస్ క్లబ్ కు నూతనంగా స్థలం కేటాయించడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి గత కొన్ని రోజుల క్రితం పెబ్బేరు ప్రెస్ క్లబ్ తరఫున వినతిపత్రం అందజేయగా ఎమ్మెల్యే అందుకు సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు ప్రొసీడింగ్ కాపీని గురువారం విడుదల చేశారు. పెబ్బేర్ ప్రెస్ క్లబ్ పై సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్, ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# యువకులు బాధ్యతాయుతంగా ఎదగాలి

**వనపర్తి నవభూమి :** సమా జంలో యువకులు బాధ్య తాయుతంగా ఎదగాలని వ నపర్తి ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ క ళాశాలలో నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో ని ర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2025 కార్యక్రమానికి ఆ యన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, జీవితంలో తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. అంతేకాకుండా స మాజంలో స్త్రీలతో పాటు కుటుంబ సభ్యులను ఇతరులను గౌరవించే తత్వాన్ని అలవర్చుకోవా లని తెలిపారు. అనంతరం సైన్స్ మేళాను పరిశీ లించి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అదే విధంగా యువతి యువకులకు నిర్వహిం చిన కవిత్వం, చిత్రలేఖనం, సైన్స్ మేళా, ఉ పన్యాస పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన ప లువురికి ప్రశంసా పత్రాలను తన చేతుల మీ దుగా అందజేశారు.

## సంపూర్ణ స్వాతంత్రం కావాలని

# పిలుపునిచ్చిన తొలి పార్టీ సిపిఐ

- వందేళ్ల ప్రజా పోరాటాల చరిత్ర సిపిఐ సొంతం
- సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు

**వనపర్తి మార్చి 13(నవభూమి ప్రతినిధి):** భారతదేశంలో వందేళ్ళ ప్రజా పోరాటాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు అన్నారు. మార్చి 23న జిల్లా కేంద్రంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య సమావేశంలో మాట్లాడారు. ముందుగా శతజయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన తొలి పార్టీ సిపిఐ అన్నారు. బిజెపి పూర్వరూపం జనసంఘ్ అన్నారు. అనేక రూపాలు మార్చుకొనినేడు బిజెపిగా మారిందన్నారు. 1885లో జాతీయ కాంగ్రెస్ గా అవతరించిన కాంగ్రెస్ అనేక రూపాలు మార్చుకొని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అయిందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి నేటి వరకు అదే పేరుతో కొనసాగుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలోకమ్యూనిస్టు యోధులు ప్రాణత్యాలు చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ కోసం పోరాడింది అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర దేశంలో ఏ పార్టీకి లేదన్నారు. 1952 లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి నెహ్రూ కంటే అధిక మెజార్టీతో ఎంపీగా గెల్పొందారున్నారు. ఆనాటి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించింది కూడా రావి నారాయణరెడ్డి అని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంతో సంబంధం లేకుండా తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. ఘన చరిత్ర గల సిపిఐ శతజయంతి ఉత్సవాలు వనపర్తి జిల్లా కేంద్రంలో మార్చి 23న భగత్ సింగ్ జయంతి రోజు జరుపుకోవటం గర్వకారణం అన్నారు.





పట్టణంలో భారీ ర్యాలీ, దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో గొప్ప సభ జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ పోరాట ఉద్యమ స్ఫూర్తిని చాటాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎత్తం మహేష్ , విష్ణు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, వంశీ పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధే సమాజ అభివృద్ధి

- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం
- మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి మార్చి13(నవభూమి ప్రతినిధి):** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ ఆధ్వర్యంలో సఖి సెంటర్ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విచ్చేసి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలని, సమాజంలో మహిళలు సగభాగం ఉన్నారని, అభివృద్ధి స్వావలంబనలో కూడా మహిళలు సగభాగం కావడానికి వారికి తగిన అవకాశాలను కల్పించాలని, సమాజం ఒక దేవాలయం ప్రతి మనిషి దైవంతో సమానమని , ప్రతి మనిషి ప్రకృతిని పర్యావరణాన్ని ఆధ్యాత్మికత దృష్టి కోనంతో చూడాలని దీనివల్ల సమాజంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాలు ఘనంగా తగ్గుతాయని, మహిళలకు గౌరవం భద్రత రక్షణ కలుగుతుందని వేద కాలంలో మహిళలకు అగ్రస్థానం కల్పించబడిందని, ప్రస్తుత ఆధునిక కాలంలో కూడా మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతూ అగ్రస్థానంలో నిలుస్తున్నారని , మహిళల అభివృద్ధితో పాటు ఈ సమాజ అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పౌరులు హక్కులు మాత్రమే కాకుండా తమ విధులను గుర్తించి బాధ్యతగా మెలగాలని సూచించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని ఈ సందర్భంగా తెలుపుతూ తమ వివిధ ప్రాజెక్టులలోని మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. మహిళలు విద్యావంతులుగా మారడం వల్ల సమాజంలో చైతన్యం, అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సఖి కేంద్రం





నిర్వహికురాలు కవిత, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ గిరిజ ప్రితి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వనజ కుమారి, ప్రముఖ డాక్టర్ గైనకాలజిస్ట్ నిర్మల విల్లింగ్ స్టాన్, సఖి కేంద్రం సిబ్బంది,రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాయక స్వామి రథోత్సవం

### తూడి మేఘారెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు

### రథాన్ని లాగేందుకు భక్తులు పోటీలు

### రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలిన భక్తులు

**వనపర్తి మార్చి 13(నవభూమి ప్రతినిధి** శ్రీరంగాపురం మండల కేంద్రంలో స్వయంభువుగా వెలసిన శ్రీ రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కనుల పండుగగా స్వామివారి రథోత్సవ వేడుకలను నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో వనపర్తి సంస్థానాదీశులు రాజా కృష్ణదేవరావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని రథం వద్దకు ఊరేగింపు తీసుకొచ్చారు.శ్రీవారిని రథంలో ఉంచి,రాజా వంశస్థులు,ఎమ్మెల్యే రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీలు పడ్డారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.











## పాఠశాల దశలోనే

# ఆశయ సాధనకు బీజం పడాలి

- తల్లిదండ్రులను, గురువులను,ఇరుగు పొరుగు వారిని గౌరవించడం నేర్చుకోవాలి
- విద్యార్థులు బాల్యం నుంచే సంస్కారాన్ని అలవరచుకోవాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి మార్చి13(నవభూమి ప్రతినిధి):** విద్యార్థులు పాఠశాల దశలోనే తమ జీవిత ఆశయాన్ని ఏర్పరచుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ జడ్పీ హై స్కూల్ లో జరిగిన టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.చంద్ర శేఖర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీమాట్లాడుతూ చిన్నప్పటి నుండే విద్యార్థులు ఒక ఆశయాన్ని నిర్దేశించుకొని అందుకోసం కృషి సాగించాలని అన్నారు. దీని కొరకు వివిధ రంగాలలో ఉన్నత స్థానానికి చేరుకున్న శాస్త్రవేత్తలు,విద్యావేత్తల యొక్క జీవిత విశేషాలను తెలుసుకొని ఆ స్థాయికి ఎదగడానికి పడిన శ్రమను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.అంతేగాక విద్యార్థులు బాల్యం నుంచే సంస్కారాన్ని అలవరచుకోవాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను,ఇరుగు పొరుగు వారిని గౌరవించడం నేర్చుకోవాలనీ ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. తెలుగు,ఇంగ్లీష్,గణితం వంటి సబ్జెక్టుల్లో విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన ఎఫ్ ఎల్ ఎన్ టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన సంగీత, శైలజ,వర్షితలకు బహుమతి ప్రధాన%శీ% చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మద్దిలేటి, హెడ్మాస్టర్ లు ఉమాదేవి, వరలక్ష్మి, ఉపాద్యాయులు రవి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.







## 19 లోపు ఈఆర్వో స్థాయిలో రాజకీయ

# పార్టీల ప్రతినిధుల సమావేశం పూర్తిచేయాలి

- మార్చి 22 లోపు జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించాలి
- పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 అప్లికేషన్లను మార్చి 21లోపు పరిష్కరించాలి
- తెలంగాణ ఎన్నికల సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం:వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి మార్చి13(నవభూమి ప్రతినిధి):** ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం తెలంగాణ ఎన్నికల సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి హాజరయ్యారు. సీఈఓ మాట్లాడుతూ మార్చ్ 19 లోపు ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం పూర్తిచేయాలని చెప్పారు. మార్చి 22 లోపు జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను మార్చి 21 లోపు పరిష్కరించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో వారి నుంచి వచ్చే అభ్యంతరాలను స్వీకరించి పరిష్కారం చేయాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ కిషన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



